


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 15 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06


## మహోన్నత వ్యక్తి అంబేద్కర్

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని నెమరగొమ్ముల గ్రామంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం భారత రాజ్యాంగాన్ని రచించి హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని అన్నారు. అనంతరం బీబీనగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ యువజన సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టల శ్యామ్ గౌడ్ ఏర్పాటుచేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిన్న రావులపల్లి గ్రామంలో సర్పంచ్ కొమురెల్లి శ్రీకాంత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, నెమరగముల సర్పంచ్ స్వర్ణలత, సిఐ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వారసత్వ సంస్కృతిక సనాతన ధర్మం భారతీయుల నిత్య వేదం కావాలి

### రాష్ట్ర ఆర్ఎస్ఎస్ సహకార వాహ ఉప్పలంచ మల్లికార్జున్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వారసత్వ సంస్కృతిక సనాతన ధర్మం భారతీయుల నిత్య వేదం కావాలనీ రాష్ట్ర ఆర్ఎస్ఎస్ సహకార వాహ ఉప్పలంచ మల్లికార్జున్ ఉపన్యసించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని మంగళవారం దేశభక్తి పరిఢవిల్లేల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్త అతిథులుగా హాజరై మాట్లాడుతూ హిందూ సమాజంలో సనాతన ధర్మం భారతీయుల ఐక్యతకు సన్మార్గానికి దిక్సూచి అని ఆయన ఉద్బోధించారు. హిందువులంతా తమ సంసకృతి సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను కాపాడుకొని ముందు తరాలకు అందజేయాలని వేద సారాల ప్రకారము ధర్మం వైపు నడిపించే ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.కాగా మార్కండేశ్వర స్వామి దేవాలయం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు.తల్లిదండ్రులు పిల్లలను చెడు వ్యసనాలనుండి దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుని ఉత్తమ జీవిత సాధకులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర సేవికా సమితి కార్యవాహిక కటకం పావని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథి డా దేవరాయ స్వామి, హిందూ సమ్మేళనం అధ్యక్షులు రుద్ర పాండు రంగ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి కొమ్ము లక్ష్మణ్, కోశాధికారి సాయిని భాస్కర్, ఉపాధ్యక్షులు సీత సత్యనారాయణ, చక్రా నర్సింహ, సింగనబోయిన సత్యనారాయణ, వంగూరు స్వామి, గునిగంటి మల్లేశం గౌడ్, కార్యవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి

# అంబేద్కర్ బాటలో నడవాలి

### రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్




**ప్రజాపక్షం/యాదాద్రి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. చిన్నతనం నుంచే అనేక వివక్షలు, సామాజిక కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయుడని గుర్తుచేశారు. విద్య మరియు సామాజిక చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ బలంగా నమ్మారని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప రాజ్యాంగ రూపకర్త ఆయనేనని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాడిన ధీశాలి అంబేద్కర్ అని ప్రశంసించారు. ఆయన ఆశయాలను కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా యువత అంబేద్కర్ బాటలో నడిచి విద్య ద్వారా సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు.

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని, ఆయన ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, వివిధ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి పాటుపడాలి

### మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాజ్యాంగ నిర్మాత అంటారు బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సమసమాజ నిర్మాణానికి పాటుపడాలని పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన, కమిషనర్ అంజన్ రెడ్డి పాలకవర్గంతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి దేశానికి చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. సిఐ రాములు ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ప్రాణ రక్షణపరంగా తీసుకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలపట్ల అవగాహన కల్పించారు ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల్లోని అసమానతులను తొలగించడానికి అంబేద్కర్ నిరంతరంగా కృషి చేసి సమాన హక్కులను కల్పించారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.వివక్షతలేని పరిపాలన ఉన్నప్పుడు అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయ పడ్డారు. దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి అంబేద్కర్ చేసినంత కృషి ఈ దేశంలో ఎవరూ చేయలేదని రాజ్యాంగ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, బీజేపీ జిల్లా నాయకులు ఎన్నం శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్ల స్వామి, శ్రీరామ మంజుల లింగస్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయ కుమార్, జింకల లావణ్య యాదగిరి, కుడికాల అఖిల బలరాం, సూరేపల్లి రాధికా రమేష్, కొమ్ము లక్ష్మణ్, సంఘం అధ్యక్షులు పెద్దల సుధాకర్, ప్రధాన కార్యదర్శి కుక్క బాల నరసింహ, సభ్యులు సిఐ రాములు, ఎస్సై భాస్కర్ రెడ్డి అన్ని వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు.

# అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండలంలోని చందేపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్‌ల విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జె.బి.రాజు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి బాబు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు చరిత్రలో చెరిగిపోనిదని కొనియాడారు. వారి విగ్రహాలను ఒకే చోట ప్రతిష్టించడం గ్రామానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. విగ్రహాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యుల ఉదారతను అతిథులు కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి సంజీవ, రితీష్, రఘు రాజు, హసిత్, అంబేద్కర్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి రామచందర్, అంజయ్య, వీరస్వామి, యాదగిరి, నగేష్, శంకర్ సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామంలో మహనీయుల స్మృతిని చాటినందుకు గ్రామస్తులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్, దూదిపాల రవీందర్ రెడ్డి, సుదగాని జయరాములు, అరవింద్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్, నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి, రాయగిరి జ్ఞానేశ్వర్, మంద శంకర్, జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి, జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్, జిల్లా నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు,నరసింహులు, గోసంగి పరమేష్, బోట్ల చిన్న రాములు, వెల్మజాల యాదయ్య, మందుల కిష్టయ్య బోట్ల నగేష్ పాల్గొన్నారు.

**శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో...**

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, రంగ శ్రీను, యువజన మండలి



సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, తవిటి వెంకన్న, కొంగరి పరుషరాములు, ఉగ్గె నరేష్, దిగోజు రమేష్ చారి, బండ సురేష్, పెరబోయిన మధు, పంజాల రాజు, ఎండీ యూనుస్, లోడి మణికంఠ, మల్గ బీరయ్య, కల్వల రాములు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తాజ్ పూర్‌లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ పాలకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ చంద్రబాబు, ఎస్‌హెచ్ఓ అనీల్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి.నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, మాజీ సర్పంచ్‌లు, అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** అంబేద్కర్ చూపిన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆయన ఆశయాలను సాధించాలని స్థానిక ఎస్సై శ్రీశైలం యాదవ్, సోలిపేట సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి రామస్వామి, పోచం రెడ్డి, సింహారెడ్డి, మోటూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ పంతులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని పలు గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.

**బోగారం :** బోగారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

**ఇంద్రపాలనగరం :** ఇంద్రపాల నగరం గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద మరియు మెయిన్ రోడ్ లోగల అంబేద్కర్ విగ్రహానికి గర్దాస్ విక్రమ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ ఐ నాగరాజు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు.

**కుంకుడుపాముల :** కుంకుడు పాముల గ్రామంలో శ్రీ చైతన్య యూత్ మరియు గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి,సెక్రటరీ శిరీష,వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్, ఫీల్ అసిస్టెంట్,గ్రామ ఆశా వర్కర్ గ్రామపంచాయతీ సిబ్బంది యువత



పాల్గొన్నారు.

**సిరిపురం :** సిరిపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.గ్రామ ఉపసర్పంచ్ ముదుగుడ్డ అనుష రమేష్ మాజీ ఎంపిటిసి పున్న వెంకటేశం వార్డు సభ్యులు, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నీర్నముల :** నీర్నముల గ్రామములో గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ప్రజల ప్రాణాలు ముఖ్యమని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, సీట్ బెల్ట్ పెట్టాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

**పల్లివాడ :** పల్లివాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,వార్డు మెంబర్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**రామన్నపేట:** రామన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య, మండల ఇంచార్జ్ కొరివి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మునిపంపుల:** మునిపంపుల గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సింగిల్ విండో డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వర చారి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**అడ్డగూడూరు :** మండలకేంద్రంతో పాటు లక్ష్మీ దేవి కాల్వ, ధర్మారం, గట్టుసింగారం, డి.రాపాక, చౌల్లరామారం, గోవిందాపురం, జానకిపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం కార్యాలయాలల్లో వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**తుర్కపల్లి :** మండలం కేంద్రంతో పాటు, ఆయాగ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, ఉపసర్పంచ్ పల్లె నరేష్, అరిగే మహిపాల్, దత్తాయపల్లిలో సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్, ఇబ్రాహింపురం మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ నాగాయపల్లి శివరాములు, గోపాల్ పూర్‌లో సర్పంచ్ పుట్ట సాయిలు, జేతిరం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవికుమార్, ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది, వేలుపల్లిలో జేరిపోతుల నరేందర్‌లు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చెరువులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గౌస్కొండ గ్రామ చెరువులో సరదాకనీ బుట్ట పడవలో వెళ్ళి దురదృష్ట వశాత్తూ బోటు బోల్తా పడిన ఘటనలో సోమవారం గల్లంతయిన యువకుడు పాండాల శివకుమార్(24) మృత దేహాన్ని రెస్క్యూ సిబ్బంది రాత్రంతా గాలించి మంగళవారం బయటకు తీశారు. కాగా మద్యం మత్తులో చెరువులో సరదాగా నాటు పడవలో 6గురు వెళ్ళిన విషయం తెలిసిందే. ఆరుగురు యువకులలో మృతుడు పాండాల శివకుమార్ గౌడ్ (24) ఉద్యోగం నిమిత్తం వెళుతున్న క్రమంలో ఐదుగురు స్నేహితులు పిలిచి మరీ పార్టీ కోసం తీసుకువెళ్లారు. అందరూ కలిసి మధ్యాహ్నం సమయంలో గ్రామ చెరువు కట్ట వద్ద కట్టేసి ఉంచిన బుట్ట బోటులో కూర్చుని ఎంజాయ్ కోసం చెరువులోకి సరదాగా 300మీటర్స్ వరకు వెళ్లారు. అంతలోనే ప్రమాదవశాత్తు బోటు బోల్తా పడి ఆరుగురు చెరువులో పడిపోయారు. మృతుడికి ఈత రాక నీటిలో మునిగిపోయాడు. మిగిలిన ఐదుగురు యువకులు ఈత కొడుతూ తప్పించుకుని బయటపడ్డారు. రాత్రి గం 8 దాటాక టిజిఎఫ్‌డి రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. మునిగిన లొకేషన్ సరిగ్గా తెలియకపోవడంతో ఆచూకీ చాలా కష్టమైంది. మృతుడు మేడిపల్లిలోని బంక్‌లో పనిచేస్తాడు. ప్రాణాలతో బయటపడిన 5గురు యువకులు భయంతో గ్రామం వదిలి పారిపోయారు. వారి ఆచూకీ



కోసం పోలీసులు ప్రయత్నించి పట్టుకున్నారు. తన కొడుకు మృతికి ఐదుగురు యువకులే కారణమంటూ బోరున విలపిస్తూ గుండెలవిశేలా రోదించారు. న్యాయం చేయాలంటూ మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.



## ఉపాధి హామీ పథకం పేదలకు వరం

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధిహామీపనిలో అత్యధిక ఎన్ఎమ్ఎమ్ఎస్ ద్వారా హాజరు పంపుతూ, అత్యధిక కూలీలతో పనిచేసి జిల్లా టాపర్‌గా నిలిచిన తుర్కపల్లి మండలం ఇబ్రాహింపురం గ్రామానికి చెందిన గడిపె ఇంద్రయ్యను మంగళవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన నివాసంలో శాలువతో సత్కరించి, అభినందించారు. ప్రతి గ్రామంలో ఫీల్ అసిస్టెంట్‌లు, సంబంధిత అధికారులు ఉపాధిహామీ పనిని మరింత మెరుగు పరచాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉపాధిహామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేదల ప్రజల అభ్యున్నతి కొరకు తెచ్చిందే ఉపాధి హామీ పథకం అని,ఈ పథకం పేదలకు వరం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఆర్ఓ ఆధిమూలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయపల్లి చెరువుల్లోకి నీళ్లు నింపాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను స్థానిక సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలోని వారి నివాసంలో లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. వారి వెంట కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, వార్డు సభ్యులు, నల్ల రాజు, ధ్యాన బోయిన నవీన్, గుంటీ రాజు, నాయకులు, ధ్యానబోయిన పోచయ్య, గాజె మల్లేష్, గొప్ప కొండల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని 11 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని నాయకులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రహం కుమార్, ఉప సర్పంచ్ మోటె రమేష్, నాయకులు జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి నాసర్, ఎండి అక్రమ్,కోట సుధాకర్,కొమ్ము శేఖర్,మోటే మహేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, యాదాసు యాదయ్య, నకిరేకంటి సుదర్శన్, ఎండి మహబూబా అలీ, ఎండి రిజ్వాన్,మహమ్మద్ అజ్మత్, గంగాపురం శంకర్,ఎండి అజార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యం వీడాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వడ్లు కాంటా వేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండలకేంద్రంలో ప్రెస్ మీట్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాద్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వడ్లు కాంటాలు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/మునగాల:** బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని సర్పంచ్ చల్లా గురవయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135వ జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందరివాడని, కులమత, వర్ణ బేదం లేకుండా అంబేద్కర్ జయంతి నిర్వహించుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ ఫలాలే నేడు అందరికి దక్కుతున్నాయని అన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుందూరు పుల్లారెడ్డి, వట్టె లింగరాజు, రమేష్, కుమ్మరి వెంకన్న, కొప్పుల వీరమ్మ, వేపెల్లి రమేష్‌బాబు, కాలే సామ్యేలు, నాగరాజు, రాయిరాల సుమన్, గుడిపాటికనకయ్య, ప్రదీప్, గోలిపూర్ణశంకర్, గోదాటి వెంకన్న, అమరగాని వంశీ, చెవుల భరత్, చెగొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నేరేడుచర్లలో

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూమాలలువేసి నివాళులర్పించారు. గుర్రపు బండిపై అంబేద్కర్ వేషాదారణలో వ్యక్తిని కోలాటాలు, డప్పులు, ఎన్సిసి విద్యార్థుల ప్రదర్శనలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్ఐ రవీందర్‌నాయక్, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

### చివ్వెంలలో

**ప్రజాపక్షం/చివ్వెంల :** అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గుంజలూరు గ్రామంలో పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుంకరి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా జరిగిన మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దు గోపయ్య, బొల్లికొండ వేణుబాబు, పి. రాజశేఖర్, వి.వెంకన్న, వి. లింగయ్య, ఆర్. మాధర్, ఎం. సునీల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

### పాలకవీడులో

**ప్రజాపక్షం/పాలకవీడు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న అవార్డు గ్రహిత, మహా మేధావి, అంటరాని తనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త జయంతిని జరుపుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెపు విజయ్ భాస్కర్‌రెడ్డి, కొత్తూరి వెంకటేశ్వర్లు, కుందూరు మట్టారెడ్డి, సురోజ, ఉపేంద్రచారి, కొండ శ్రీను, బెజ్జం సైదులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు నేడు సూర్యాపేట రెడ్ హౌస్‌లో జరగనున్నజిల్లా స్థాయి సమావేశానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఇందిర భవనంలో ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, చీరు వ్యాపారుల యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్, నాయకులు చింతకాయల రాము పాల్గొన్నారు.

## గిరిజాతి ఆవు దూడకు అరుదైన శస్త్ర చికిత్స



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన సందర్భంగా హాలియా నుండి వైద్యం కోసం వచ్చిన గిర్‌జాతి ఆవుదూడకు నిర్వహిస్తున్న, విరిగిన తొంటి ఎముక శస్త్ర చికిత్సను తిలకించిన జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు స్పందించి వృత్తిపట్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య సేవలను అభినందించారు. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన కేసులు వచ్చినప్పుడు శస్త్ర చికిత్స చేయడం, ఇక్కడ కాదని రెఫరల్ ఆసుపత్రులైన హైదరాబాద్, గన్నవరం లేదా ఖమ్మం తీసుకు వెళ్లామని, వదిలేస్తారని కాని అసిస్టెంట్ డైరెక్టర్ పి.పెంటయ్య మాత్రం తొంటి విరిగి లోపల కండరాలు పగిలి రక్తం పేరుకుపోయి లేవలేని దూడకి కనీసం ఎక్స్‌రే సదుపాయం లేకున్నా కావాల్సిన పనిముట్లు సేకరించుకుని పది గంటల వరకు సమయం వెచ్చించి తన పరిధి కాకపోయిన సుదూరం నుండి వచ్చిన ఆవు దూడకి శస్త్ర చికిత్స చేయడం అతని వృత్తి పట్ల ఉన్న అంకితభావం అన్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా హలియా పట్టణానికి చెందిన ఆవుల యాజమాని హైదరాబాద్ నుంచి గిర్ ఆవు దూడతో సహా రవాణా చేస్తుండగా చౌటుప్పల్ ప్రాంతంలో అకస్మాత్తుగా ఆటోలో నుండి దూడ రోడ్డు మీదకు దూకింది. నడుస్తున్న వాహనం నుండి దూకడంతో తొంటి బొక్క విరిగి దూడలేవడంలేదు. హలియాకి వచ్చి వైద్యం కోసం ప్రయత్నించగా అక్కడి పశువైద్యులు సూచనల మేరకు కోదాడకు తీసుకవచ్చారు. దూడను పరిక్షించిన పి.పెంటయ్య సర్జరి చేయడానికి సిద్ధమయ్యారు. కాని పట్టణం నుండే కాక వివిధ మండలాల నుంచి వచ్చిన కేసుల తాకిడి, నడిగూడెం మండలం సుదూరం నుండి వచ్చిన ఒక వృద్ధ యాజమాని కుక్కకు గర్భశయం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఆవుదూడకు శస్త్ర చికిత్స నిర్వహించి విరిగిన ఎముకను అతికించడానికి నాలుగు రాడ్లువేసి రాత్రి పది గంటల వరకు విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. ఈసందర్భంగా డాక్టర్ పెంటయ్యను జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో భూక్య మధు, కాపుగల్లు వైద్యాధికారి సిరాపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, గూడెపు ఉదయ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి



**ప్రజాపక్షం/కోదాడ:** అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా కోదాడ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ జిలానీ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. హెల్మెంట్, సీటుబెల్ట్ వినియోగం తప్పని సరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ చరణ్, ఎస్ఐ లు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, దళిత నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఘన సన్మానం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన జక్కుల వీరయ్య యాదవ్‌కు చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల యాదవ్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవ్‌లు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలోని యాదవ్‌లంతా ఏ సమస్య వచ్చినా అందరూ ఏకాభిప్రాయంతో సంఘటితంగా ముందుకు వచ్చి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో చింతలపాలెం యాదవ్ సంఘం మొర్రి, మేకల ఆంజనేయులు, పెరుగు సుబ్బారావు, ప్రాన్సిస్ నర్సింహారావు, నర్సింహారావు, కొండలు, శ్రీను పాల్గొన్నారు.

## భావి తరాలకు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆర్టిసి నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ బస్టాండ్ లో ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని,సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడని ప్రతి ఒ క్కరు వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భీమ్ రెడ్డి,డిపో మేనేజర్ రమణ,వెంకటమ్మ రీజినల్ ప్రెసిడెంట్ కొర్ర లింగ నాయక్,శ్రీహరి,అన్ని మల్ల నరసిహ్మ,యారా చంద్రయ్య,హుస్సేన్ చంద్రమౌళి ,రామ లింగం,ఆర్‌సుక్కో పాల్గొన్నారు.

## లారిని వెనుక నుండి ఢీకొట్టిన డిసిఎం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడెం నుండి వరి ధాన్యం లోడుతో వస్తున్న డిసిఎం రోడ్డు వెంట ఆగి ఉన్న లారీని వెనుకనుండి ఢీకొట్టింది. దీంతో డిసిఎం వ్యాన్ మొత్తం పూర్తిగా ధ్వంసమైంది. ధాన్యం బస్తాలు మొత్తం రోడ్డుపై పడిపోయాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల పోలీసులు తెలిపారు.

## డెక్కన్ సిమెంట్స్ కార్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

**ప్రజాపక్షం/పాలకవీడు:** డెక్కన్ సిమెంట్స్ కార్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం డెక్కన్ సిమెంట్ వారు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరీ యస్‌రావు లు మాట్లాడుతూ పాఠశాలలు, పెట్రోల్ బంకు, ఆసుపత్రులలో ఏదేన అగ్నిప్రమాదాలు సంభవిస్తే వాటిని నిరోదించే పరికరాలు ఏర్పాటు చేసి నిరంతరం వాటిని పర్యవేక్షించాలని, అగ్నిప్రమాదాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కొంతమంది సెక్యూరిటికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెఫ్టి కన్వీనర్ మనోహర్‌గౌడ్, సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



**ప్రజాపక్షం/రామన్నపేట :**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్ 2026 ప్రోగ్రాంను జిల్లా ఎస్పి ఆకాంక్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశానుసారం రామన్నపేట మండలంలోఉన్న ప్రతిగ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం భాగంగా బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామన్నపేట గ్రామం మరియు తుమ్మలగూడెం గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటి సభ్యులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామన్నపేట మండలంలో ఉన్న అన్ని గ్రామల రోడ్డు, మలుపుల దగ్గర సైన్ బోర్డును ఏర్పాటు చేయాలనీ, గుంతలను పుడ్చాలని మరియు రోడ్డుకు ఇరువైపుల అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని కోరారు. రోడ్ సెఫ్టి గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, రామన్నపేట ఇంద్రపాలనగరం గ్రామసర్పంచ్‌లు మరియు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/వలిగొండ :**భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బందారపు లింగస్వామి గౌడ్, రాసకొండ కృష్ణ, ఆకు పుల్లయ్య, రావుల పద్మా రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మందుల లక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు అమరేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నరసింహ, మహేశాల రామ నర్సు, మహేశ్వర మత్స్యగిరి, దంతూరి అరుణ్, రాస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/చండూరు :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం చండూరులో ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరు మండలంలోని బంగారిగడ్డ, పుల్లెంల, గుండ్రపల్లి , తుమ్మలపల్లిలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బంగారిగడ్డ గ్రామంలో భీమ్ సేనా యూత్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని గ్రామంలో 2కిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్ రోడ్ డ్యాం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సమానత్వం , అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషిని కొనాయాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపల్లి సునీతశ్రీనివాసులు , ఉప సర్పంచ్ మహ్మద్ మహెబూబ్ , మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న, విపిఒ కోటి , తలారి ముత్తయ్య, కొడ్రెడ్డి పల్లవిసాయి, బోయపల్లి సాయి, సల్వాది కవిత మహేష్, రామచంద్రం , భీమ్‌సేనా యూత్ సభ్యులు ఇరిగి భరత్ ,మహేష్ , నర్సింహ్మా, పల్లె యాదయ్య, కొడ్రెడ్డి నర్సింహ్మా, శంకర్ , నాగార్జున,రాజు పాల్గొన్నారు.

### గుండాలలో

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎంఎల్ఎ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హజరై డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి, మహనీయుడు, సమ సమాజం స్వాప్నికుడిగా, భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి, సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడిగా అంబేద్కర్ కీర్తి గడించారని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గూడ రవికుమార్, ఉప సర్పంచ్ చొప్పరి సోమయ్య, విగ్రహ ప్రతిష్టాపన అధ్యక్షులు పానుగంటి విజయ్, ఉపాధ్యక్షులు నర్సింహా, యూత్ అధ్యక్షులు సురేష్, గౌరవాధ్యక్షులు శోభన్‌బాబు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం, సుద్దాల, బ్రహ్మణపల్లి, రామారం, మసాన్‌పల్లి, మరిపడిగ, తుర్కలషాపురం, వస్తాకొండూరు గ్రామాలలో గుండాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం మెత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రై తులు ధాన్యాన్ని తేమ లేకుండా, తాలు లే కు ండా కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స ర్పంచ్ గూడెపు కుమార్, ఉప సర్పంచ్ సో మ య్య, సిఈవో నాగయ్య, సోమన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం

### సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె వెంకన్న



**ప్రజాపక్షం/చండూరు :** సిఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పల్లె వెంకన్న అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన పల్లె శ్రీలతరాజు 34వేల 500, నాగలగాని పల్లవికి 27వేలు, దేశిడి రాములు 40వేలు, పల్లె ఇస్తారి 24వేలు, మునుకుంట్ల రేణుక 60వేలు, బోయపల్లి పద్మ 10వేలు మొత్తం ఆరుగురికి మంజూరైన 1లక్ష95 వేల 500 వందల రూపాయల విలువ కలిగిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పల్లె వెంకన్న పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి ఇరిగి రాజు, చండూరు ఎఎంసి డైరెక్టర్ తలారి నర్సింహ్మా, వార్డు సభ్యుడు సల్వాది కవితమహేష్, కాంగ్రెస్ నాయకులు బోయపల్లి సైదులు, బొడ్డు ముత్తయ్య, సుంకరి శివనారి, పల్లె యాదయ్య, కొన్‌రెడ్డి నర్సింహ్మా, ఇరిగి నర్సింహ్మా, ఇరిగి సాల్‌మన్, సల్వాది గౌతమ్, ఇరిగి శ్రవన్, యూసుఫ్, బోయపల్లి సందీప్, నల్పరాజు మహేష్ ,జక్కలి శ్రవన్, జంగం రవి, జాగటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/తిప్పర్తి :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళవారం అయన మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం రాశులను,రికార్డులను,ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రికార్డుల ద్వారా తనిఖీ చేసి తెలుసుకున్నారు.వచ్చిన ధాన్యాన్ని సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు పంపించాలని,ఎక్కడ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఈ రబీలో ధాన్యం కొనుగోలుకుగాను, జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 286 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ కొలిచే యంత్రాలు,టార్పాలిన్లు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు ఇబ్బందులు సృష్టించకుండా మిల్లర్లతో సీజన్ కు ముందే మాట్లాడడం జరిగిందని,అలాగే ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని, ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు వెంటనే దించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తి లోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## అంబేద్కర్ మార్గమే సమానత్వ భారతానికి దారి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారతరత్న అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సామాజిక న్యాయం,సమానత్వం,స్వేచ్ఛలకు పునాది అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఇంకా కొనసాగుతున్న కులవివక్ష, అసమానతలను నిర్మూలించడానికి అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఐక్యత, పోరాటం అనే అంబేద్కర్ సందేశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య ప్రజల హక్కులు క్షీణిస్తున్నాయని, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటాలు కొనసాగించాలని ఆయన తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను అవగాహన చేసుకొని సమాజ మార్పు కోసం ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,సిపిఐ నాయకులు ముండ్ల ముత్యాలు, ఎం. నందం, బాసాని వెంకటయ్య,సీతారాములు, మదర్, తెల్లగమల్ల దశరథ, పుట్టల సుజాత, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలో యువతదే ప్రధాన పాత్ర

**ప్రజాపక్షం/హాలియా:** రోడ్డు భద్రత నిర్వహణలో యువత ప్రధాన పాత్ర అని హాలియా సిఐ సతీష్ రెడ్డి అన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం హాలియాలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రోడ్డు భద్రత లో అందరం భాగస్వాములం అవుతామంటూ సంతకాలు చేశారు. అనంతరం సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ మనిషికి ప్రాణాలే ప్రధానమని ఆ తర్వాతే మిగిలిన వన్నీ అందుకోసం ప్రతి ఒక్కరూ ప్రయాణంలో భద్రత గా ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణమైన మద్యాన్ని సేవించరాదని దీంతో పాటు హెల్మెట్ ధరించాలని యువతకు అవగాహన కల్పించారు. వాహనాలపై వెళ్లేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడిపితే ఎదుటివారు కూడా ప్రమాదాల బారిన పడతారని దీనిని నివారించడంపై యువత బాధ్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రమాదాలకు కారణం అవుతున్న వాటిని గుర్తించి నివారించగలిగితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. ప్రమాదాల నివారణకు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమాలు హాలియా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని టూటౌన్ సీఐ రాఘవరావు యువతకు సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ మండలంలోని దోమలపల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ తో యువతకు భద్రత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో టూ టౌన్ సీఐ రాఘవరావు పాల్గొని స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిలో ముందుకు సాగుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రూరల్ ఎస్ఐ సైదా బాబు యువతకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, యువత,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ప్రజాపక్షం/హాలియా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, హాలియా సిఐ సతీష్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీంతోపాటు హాలియా తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా జయంతి ఉత్సవాలు జరిపించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్,కౌన్సిలర్ బొంగరాలు ఏసు రాజు,పిల్లి ఆంజనేయులు,సైదులు,విజయ్,యనమల సత్యం,కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్,నాగరాజు,నామ లింగయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కొండమల్లేపల్లిలో



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ అని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్ అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి, అరటిపండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్, ఉప సర్పంచ్ గడ్డం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, వార్డు సభ్యులు కూర దేవేందర్, ఇస్లావత్ సురేష్, ఇమ్మడి వెంకటమ్మ, భూతరాజు లక్ష్మయ్య, జాగటి భాస్కర్, కూర సాలయ్య, రవి, కృష్ణ, వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఫలాలు ప్రతి ఇంటికి చేర్చాలి

ప్రజాపక్షం/మోతె : రాజ్యాంగ ఫలాలు ప్రతి ఇంటికి చేర్చే లక్ష్యం ప్రభుత్వం కృషి చేస్తుందని తహశీల్దార్ యం. వెంకన్న, ఎంపిడిఒ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ కన్న కలలు నెరవేర్చాలని, ఉన్నత లక్ష్యంతో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్, సర్పంచ్ దోసపాటి అనురాధ, పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మణ్, ఉపసర్పంచ్ ఉపేందర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఆర్ఐ రమేష్, ఏఎస్ఐలు శ్రీరాములు, మల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాపక్షం/అనంతగిరి: ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని నల్లగొండ డిఎస్‌పి రవికుమార్, వాయిలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్‌పి రవికుమార్, యువకుల్లో చదువుమీద పట్టు ఉండాలని, ప్రతి యువకుడు ఒక అంబేద్కర్ వలే చదివి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని పదిమందికి చేయూతనివ్వాలని కోరారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంటు రమా నాగేశ్వర రావు, బరిగల దుర్గప్రసాద్, గుండెపంగు రమేష్, గద్దె రఘు, వెంపటి వెంకటేశ్వరరావు, చుండూరు వెంకటేశ్వరరావు, కంటు నాగార్జున, గుండ్లపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## పాలకవీడు

ప్రజాపక్షం/పాలకవీడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న అవార్డుగ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త జయంతిని జరుపుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్రెపు విజయ భాస్కర్‌రెడ్డి, కొత్తూరి వెంకటేశ్వర్లు, కుందూరు మట్టారెడ్డి, సురోజ, ఉపేంద్రచారి, కొండ శ్రీను, బెజ్జం సైదులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, నాయకులు ముస్కాల కిషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పల్స వెంకన్న, వార్డు కౌన్సిలర్ పడిదల వెంకన్నలు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, జ్యోతి కరుణాకర్, విష్ణుస్వరూప్, పిడమర్తి కళ్యాణ్, గ్యార శ్రీను, గౌస్, దైద కృష్ణ పాల్గొన్నారు.

# అనర్హత ఫిర్యాదుల లొల్లి




ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో ఎన్నికల అనంతరం రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. 3వ, 25వ వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లపై తప్పుడు పత్రాల ఆరోపణలతో గత కొద్ది రోజుల క్రితం వాట్సాప్‌లలో చక్కర్లు కొట్టగా, వరుసగా ఫిర్యాదులు నమోదు కావడంతో అనర్హత డిమాండ్లు తెర పైకి వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఈ ఫిర్యాదులు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. మొదటగా 3వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి పై అదే వార్డుకు చెందిన ఓటర్లు దొంతిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, నకిలీ పత్రాలు సమర్పించి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆరోపించారు. ముఖ్యంగా తన పేరిట ఎటువంటి ఆస్తి లేకపోయినా, వేరొకరి పేరిట ఉన్న ఇంటిని తనదిగా చూపించి అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు ఫిర్యాదులో వివరించారు. అదే విధంగా సదరు ఇంటిపై హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో పన్నులు బకాయి ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారుల సహకారంతో నో డ్యూ సర్టిఫికెట్‌ను అక్రమంగా పొందినట్లు ఆరోపించారు. ఇంకా ఈ వ్యవహారంలో ప్రతి పాదకుడిగా ఉన్న వ్యక్తి కూడా తప్పుడు సమాచారం సమర్పించినట్లు తెలిపారు. ఒకే ఇంటి నెంబర్‌పై తండ్రి, కొడుకులు వేర్వేరు విధాలుగా యాజమాన్యం హక్కులు చూపించి సర్టిఫికెట్లు పొందడం మున్సిపల్ వ్యవస్థలోని లోపాలను బయటపెడుతుందని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై ఇప్పటికే సూర్యాపేట జిల్లా కోర్టులో ఎన్నికల ట్రిబ్యునల్ వద్ద ఇవోపి 2/2026 కేసు విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఇక 25వ వార్డు విషయానికి వస్తే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినదగ్గుల నరేష్ కూడా ఇదే తరహాలో ఆరోపణలతో ఫిర్యాదు చేశారు. తనపై గెలిచిన కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి ఎన్నికల్లో గెలిచారని ఆరోపించారు. ముఖ్యంగా తన పేరిట ఇల్లు లేకపోయినా వేరే వ్యక్తికి చెందిన ఇంటిని తనదిగా చూపించి నోడ్యూ సర్టిఫికెట్ పొందినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోణంలో ఈ కేసులు కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. హుజూర్‌నగర్‌లో ఇదే విషయమై ప్రస్తుతం చర్చ కొనసాగుతుంది.

# ప్రజలకు అవగాహన కల్పించడం హర్షనీయం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : న్యాయవ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన ఏర్పరచడంతోపాటు అందులో ఉన్న లోటుపాట్లను కూడా కూలంకుశంగా వివరించడం హర్షనీయమని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ప్రముఖ రచయిత వై.వై.రెడ్డి యానాల (యానాల యాదగిరి రెడ్డి) రచించిన తొమ్మిదవ రచన న్యాయంచట్టం తీర్పులుఅమలు తీరు అనే పుస్తకాన్ని ఆవిష్కరించి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. చాలా సాధారణమైన భాషలో, అందరికి అర్థమయ్యే విధంగా రచయిత తన రచనా నైపుణ్యంతో ప్రస్తుత న్యాయవ్యవస్థలో జరుగుతున్న తీరు తెన్నులను కళ్ళకు కట్టినట్లుగా వివరించారని ప్రశంసించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం తగ్గిపోతున్న నేటి రోజుల్లో కూడా వ్యయ ప్రయాసలు తట్టుకొని తొమ్మిదవ పుస్తకం ప్రచురించడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతివారు పుస్తక పఠన అలవాటును పెంపొందించుకోవాలని అభిలాషించారు. ప్రతివారు ఈ పుస్తకం చదివి న్యాయవ్యవస్థ గురించి క్షుణ్ణంగా తెలుసుకొని చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనుల్లో పారదర్శకతకే పెద్దపీట



ప్రజాపక్షం/గరిడేపల్లి : ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో సాంకేతికతను జోడించి పనుల నిర్వహణలో మరింత పారదర్శకత తీసుకరావడమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వర్కింగ్ మేట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా ఇకపై ప్రతిరోజు కూలీల హాజరు, ఫోటోల ద్వారా సేకరించాల్సి ఉంటుందన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో హాజరును ఎలా నమోదు చేయాలి, సాంకేతిక సమస్యలు తలెత్తితే ఎలా పరిష్కరించుకోవాలి అనే అంశాలపై ఎపివో, టెక్నికల్ టీమ్‌కు అవగాహన కల్పించారు. ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరు పని ప్రదేశంలో ఉండాలని, కొత్త యాప్ ద్వారా ఫోటోలు తీయడం వల్ల అవినీతికి తావుండదని స్పష్టం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మేట్స్ సహకరిస్తూ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపివో రాతికింది సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సురేష్, హరిక, శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ పవనక్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన పెంచుకోవాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి : రోడ్డు ప్రమాదాలను నివారించడంలో యువత అవగాహన పెంచుకోవాలని గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు బాటలో నడవకుండా మంచి మార్గంలో నడిచి అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. యువకులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండి గ్రామానికి ఈ దేశానికి ఉత్తమ పౌరులుగా నిలవాలని ఆయన కోరారు. ప్రస్తుతం విపరీతంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి, అంబేద్కర్ యూత్ సభ్యులు అమరారపు శివాజీ, భరత్, కడప అనిల్, బందారు వేణు, బందారి విజయ్, పిడమర్తి వివేక్, విక్కి, సన్ని, గోపి, సాయి, గురవయ్య పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని మాచారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇటుకల శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, అనిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, సరిత సందీప్‌రెడ్డి, చౌడయ్య, మస్తాన్, మధు, సురేందర్ పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో

ప్రజాపక్షం/గరిడేపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండల పరిధిలోని గారకుంటతండాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు అరుణరమేష్‌నాయక్, ఉప సర్పంచ్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి రమ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నడిగూడెం

ప్రజాపక్షం/నడిగూడెం: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, తహసీల్దార్ సూరయ్య, ఎస్ఐ అజయ్‌కుమార్, సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్తగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, దున్న వెంకన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్‌లో

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిన్నని ఎల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సందీప్ పేదలకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలమ్మ, ఎస్ఐ కస్తాల గోపికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్టిశేషయ్య, ఉపసర్పంచ్ ఆర్తి నరేష్, ఎడవెల్లి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

**గూడెపుకుంట తండలో...**దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నేడు మనందరికి రక్షాకవచం అని గూడెపుకుంట తండ గ్రామ సర్పంచ్ లచ్చిరామ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య నాగలక్ష్మి నాగేందర్, దుబ్బా, భూక్య పద్మ సురేష్, గుగులోతు రాందాస్, జెరుపుల రమేష్ పాల్గొన్నారు.

**అన్నారం బ్రిడ్జిలో...** నిమ్న వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రూపశిల్పి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామ పంచాయితీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య, మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కోదాడలో

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె నయీం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌కె నయీం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితుల ముద్దుబిడ్డ భారతదేశ ముఖ చిత్రాన్ని మార్చినటువంటి మహనీభావుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పయిడిమర్రి సత్యబాబు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో

ప్రజాపక్షం/గరిడేపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం, కార్యదర్శి జానకి, అమరారపు శివాజీ, కడప అనిల్, బందారు వేణు, భరత్, బందారి విజయ్, పిడమర్తి వివేక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమి!

భానుడి భగభగకు అల్లాడుతున్న ప్రజలు
వారం రోజులుగా పెరుగుతున్న ఎండ తీవ్రత
42 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
బయటకు రావాలంటేనే జంకుతున్న జనం





**ప్రజాపక్షం/నకిరేకల్ :** నల్గొండ జిల్లాలో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగి జిల్లాను నిప్పుల కొలిమిని తలపించేలా మార్చాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వ్యాపారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నానికి ముందే రోడ్లు నిప్పుల కొలిమిలా మారుతుండటంతో జనజీవనం స్తంభించిపోతోంది. వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. అగ్నిధారలు కురుస్తున్నట్లుగా ఉన్న వాతావరణంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. ఇప్పటికే 42 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే మున్ముందు ఎలా ఉంటుందోనన్న భయం నెలకొంది.

రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తపడాలని సూచిస్తున్నారు.ఎండ తీవ్రతతో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వినియోగం విపరీతంగా పెరిగింది. అయినప్పటికీ వేడి తగ్గకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా తువాలు ధరించడం, తరచూ నీరు తాగడం, కొబ్బరినీళ్లు నిమ్మరసం వంటి సహజ ద్రవాలు తీసుకోవడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. బైక్‌పై ప్రయాణించే వారు ముఖం, చేతులను కప్పుకోవాలి. చిన్నపిల్లలు, వృద్ధులు ఇంట్లోనే ఉండేలా చూసుకోవాలి.తరచూ శుద్ధమైన నీరు తాగడం,కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజ ద్రవాలు తీసుకోవడం అవసరం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు ఆహారంలో భాగం చేసుకోవాలి.కూల్‌డ్రింక్స్, గ్యాస్ పానీయాలు, మత్తు పానీయాలు దూరంగా ఉంచాలి. అధిక మసాలా, ఆయిల్ ఉన్న ఆహారం తీసుకోవడం తగ్గించాలి.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. ఏప్రిల్ నెలలోనే ఈ స్థాయిలో ఎండలు నమోదవుతుండటంతో మే నెలలో పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశముందని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు,వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా మాత్రమే ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం

జంక్షన్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి



**ప్రజాపక్షం/తిప్పర్తి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70 లక్షల రూపాయల వ్యయంతో తిప్పర్తి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.అలాగే 10 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్‌ను ప్రారంభించారు.తిప్పర్తి మండల అభివృద్ధిపై మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా,మరో 100 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.మొత్తం 235 ఇండ్లను త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. అదనంగా గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, మహిళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు, రైతులకు మద్దతు ధర అందించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.డ్రైనేజీ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయల నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఏఎమ్మార్పీ కాలువలకు 450 కోట్లతో లైనింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జూకిరి రమేష్, సర్పంచు రజిత,జె.శ్రీనివాస్,వై.అశోక్ రెడ్డి,రమేష్, శ్రీధర్ రెడ్డి, గణేష్, సంపత్ రెడ్డి,పాశం రామ్ రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి. సందీప్ రెడ్డి. ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జార్జిరెడ్డి ఆశయాలు నేటికీ మార్గదర్శకం

ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పిడిఎస్‌యూ వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలు నేటికి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యూ పూర్వ నాయకులు బాణాల రామ్‌రెడ్డి, గజ్జి రవి, బొల్లికొండ లింగయ్య అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ జార్జి రెడ్డి కేవలం 23 ఏళ్ల వయస్సులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫాసిస్ట్ శక్తుల అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని, విద్యార్థుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. అంబేద్కర్,జార్జి రెడ్డి ఆశయాలు మతోన్మాద, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా సమానత్వ సమాజ నిర్మాణానికి దారితీస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంబయ్య,పిఏసిఎస్ మాజీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,పన్నాల రాఘవరెడ్డి,పిడిఎస్‌యూ పూర్వ నాయకులు నల్లగాటి ప్రసన్నరాజు, రాయి కృష్ణ,అంబటి చిరంజీవి,గూడూరు సుధాకర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,గాజుల సుకన్య, సాదుల నర్సయ్య, చెట్టుపల్లి కాశిరాం,తదితరులు పాల్గొన్నారు.

# మూలమలుపుల వద్ద సూచిక బోర్డుల ఏర్పాటు




**ప్రజాపక్షం/- నాంపల్లి:** రోడ్డు భద్రత ఉత్సవాల సందర్భంగా మంగళవారం నాంపల్లి మండల పరిధిలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి ఎస్‌ఐ కే లింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రమాదాలు జరిగే అవకాశమున్న రహదారుల మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు (సైన్ బోర్డులు) మరియు వేగ నియంత్రణ స్టాపర్లు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్లపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రయాణించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.



# సుశీలమ్మ జీవితంలోను,మరణంలో కూడా స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మానవ సేవే ప్రధాన లక్ష్యంగా జీవించి,మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో ముందడుగు వేసిన కనుకుంట్ల సుశీల జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం నకిరేకల్‌లోని లక్ష్మీ సుజాత ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో వివిధ రాజకీయ,సామాజిక సంస్థల నాయకులు పాల్గొని సుశీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వక్తలు మాట్లాడుతూ మూఢనమ్మకాలకతీతంగా శాస్త్రన్ని నమ్మి తన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల అధ్యయనార్థం దానం చేయడం,నేత్రదానం ద్వారా నలుగురికి చూపునివ్వాలనే ఆకాంక్షను కార్యరూపంలోకి తీసుకురావడం ఆమె సేవా భావాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి,ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, లయన్స్ క్లబ్ ప్రతినిధి ఎర్ర శంభులింగారెడ్డి,గొర్రెలు మేకల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్,బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్షుడు మేకల జాన్‌రెడ్డి,భర్త శంకర్‌రెడ్డి,కుమారులు సుధీర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/త్రిపురారం :** ఈ శతాబ్దపు మహా మేధావి కోట్లాది బ్రతుకులో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అనార్తుల ఆశా దీపమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం త్రిపురారం ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిన మహానీయుడు అన్నారు.దళితులు గిరిజనులు వెనకబడిన కులాల వర్గాలకు రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ,ఎస్‌ఐ కే నరేష్,మాజీ ఎంపిపి సలహాదారుడు,అనుముల శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ నాయక్,మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,చంద్రారెడ్డి,మడుపు శ్రీనివాస్,అనుముల శ్యాంసుందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి జంగిల్ శ్రీనివాస్,చింతకాయల యాదయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్,జార్జిరెడ్డి స్ఫూర్తిని కొనసాగిద్దాం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,యువ మేధావి,పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జి రెడ్డి స్ఫూర్తితో ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పీడీఎస్‌యూ పూర్వ,ప్రస్తుత విద్యార్థులు పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోఎన్‌జీ కాలేజీ నుంచి గడియారం సెంటర్ వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె. పర్వతాలు,పూర్వ ఉపాధ్యక్షులు గూడూరు జానకిరాం రెడ్డి,జిల్లా పూర్వ అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్,జార్జిరెడ్డి ఇద్దరూ అణచివేతకు, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన మహానుభావులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ నాయకులు పీడీఎస్‌యూ నాయకులు ఇందూరు సాగర్,చింతకుంట్ల రవీందర్, వెంకులు, శేఖర్ రెడ్డి,జగతి,సీహెచ్ గురూజీ,బచ్చిరెడ్డి, సురేందర్, తోట నరసింహాచారి, తదితరులు పాల్గొన్నారు.